

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

సోమవారం
2-12-2024
పేజీలు 4

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


### విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలకు

## ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**ఫలప్రదమైన ఐటీ మంత్రి లోకేష్ ప్రయత్నం - విశాఖ ఐటీ రంగంలో గేమ్ చేంజర్ కాబోతున్న టీసీఎస్ -తొలి దశలో 2000 మందితో కార్యకలాపాలు**




విశాఖపట్నం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం విజయవంతమైంది. దేశంలోనే అత్యున్నత ఐటీ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కార్యకలాపాలు విశాఖ నుంచి ప్రారంభించడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది విశాఖ ఐటీ చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయంగా నిలవనుంది. అంతే కాకుండా టిసిఎస్ రాకను ఐటీ గేమ్ చేంజర్‌గా అభివర్ణిస్తున్నారు. ఐటీ నిపుణులు. టిసిఎస్ రాకతో పెద్దఎత్తున ఉద్యోగాలతో పాటు రాష్ట్రానికి మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని చెప్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. దేశంలోనే అత్యంత ప్రధానమైన దిగ్గజ సంస్థ టిసిఎస్ కార్యకలాపాలను విశాఖ నుంచి ప్రారంభించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. విశాఖ ఐటీ హిల్స్‌పై డినోటిఫైడ్ ప్రదేశంలో ఉన్న భవనం తమకు కావాలని టిసిఎస్ యాజమాన్యం కోరడంతో డల్లాస్ టెక్నాలజీస్ మిగతా 2లో

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బీఎస్పీ మహాధర్నా

విశాఖపట్నం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో బహుజన్ సమాజ్ పార్టీ లక్నో ఎంపీ గౌతమ్‌రామ్ జి పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇక్కడికి విచ్చేసి ఉక్కు ఉద్యమానికి తమ సంఘీభావాన్ని తెలిపారు. ముక్కు ఉద్యమానికి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఎంపీ రాంజీ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 23 పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరించాలని నిర్ణయించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా చెప్పారు. నవరత్న కంపెనీలైన ఎయిర్పోర్ట్, ఎయిర్ ఇండియా, రైల్వే, బిఎస్ఎన్ఎల్ లాంటి దిగ్గజ కంపెనీలను ప్రైవేటీకరించడం రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అపహస్యం చేయడమే అన్నారు. దళిత బహుజనులకు రాజ్యాంగ స్ఫూర్తితో పొందిన రిజర్వేషన్ హక్కులను



ఇరివేర్యం చేయాలన్న తలంపుతోనే ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మేస్తున్నారని దుయ్యబట్టారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం ఇంటింటి నుంచి ప్రతిబింబించాలన్నారు. 45 లక్షలకు పైగా కార్పొరేట్ సంస్థల అప్పులను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం కేవలం 20 వేల కోట్ల విశాఖ ఉక్కు అప్పులు రద్దు చేయకపోవడం ప్రైవేటీకరించాలన్న కుట్రలో భాగమేనన్నారు. విశాఖ ఉక్కు సొంత కన్నులు కేటాయించకుండా అప్పులు ఊపులోకి నెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ పార్టీ పార్లమెంట్లో ఆందోళన చేస్తుందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉద్యమానికి జాయింట్ యాక్షన్ కమిటీని ఆయన ప్రకటించారు. ఈ కమిటీ చైర్మన్గా ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వివి రమణమూర్తి, కన్వీనర్‌గా మాజీ ఎమ్మెల్యే లకే రాజారావును ఆయన హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. జాయింట్ యాక్షన్ కమిటీ విశాఖ ఉక్కు ఉద్యమాన్ని మరింత ఉచితం చేస్తూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఇంకా ఈ సమావేశంలో మాజీ డిజిపి పూర్ణచంద్రరావు, ప్రకాష్ రావు బీఎస్పీ నాయకులు పరంధామయ్య, గురప్ప, ఏడుకొండలు, సోము రాంబాబు, మల్లిక్, విశాఖ స్టీల్‌ప్లాంట్ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, నీరుకొండ రామచంద్రరావు, వర్షాల శ్రీనివాస్, అయోధ్యరాం రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన బీఎస్పీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. తొలిత ఎంపీ రాంజీ, పూర్ణచంద్రరావు వివి రమణ మూర్తులతో కలిసి బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## అంగరంగ వైభవంగా గంటా పుట్టిన రోజు వేడుకలు



విశాఖపట్నం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఎం.వి.పి.కాలనీలోని ఆయన స్వగృహంలో సింహాచలం దేవస్థానం ప్రధాన పురోహితుడు గొడవర్తి శ్రీనివాసాచార్యుల నేతృత్వంలో వైదికులు వేద ఆశీర్వచనం మిగతా 2లో

## జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి..**
**జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి**



విశాఖపట్నం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2024 డిసెంబర్ 2న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యుసిడి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు డిసెంబర్ 2వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

## నదీ తీరాలు, శివాలయాల వద్ద విస్తృత బందోబస్తు

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**



విజయనగరం క్రైమ్, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

కార్తీక మాసం చివరి రోజైన పోలి పాఢ్యమి సందర్భంగా డిసెంబరు 2న జిల్లా వ్యాప్తంగా నదీ తీరాల్లో, శివాలయాలు వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ డిసెంబరు 1న ఆదేశించారు. కార్తీక మాసం చివరి రోజైన పోలి పాఢ్యమి రోజున పెద్ద సంఖ్యలో భక్తులు నదులు, సముద్ర తీరాల్లో స్నానాలు ఆచరించే అవకాశం ఉన్నందున ఎటువంటి ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. స్నానాలు ఆచరించే ప్రదేశాల్లో భక్తులు నీటిలో మునిగి పోకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన ప్రదేశాల్లో ఈతగాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. శివాలయాలు, నదీ తీరాల్లో భక్తుల వస్తువులు దొంగతనాలకు గురి కాకుండా పెట్రోలింగ్ నిర్వహించే విధంగా పోలీసు సిబ్బందిని నియమించాలన్నారు. చైన్ స్నాచింగ్స్ జరగకుండా మఫ్టీలో పోలీసు సిబ్బందిని నియమించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. పోలి పాఢ్యమి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, చైన్ స్నాచింగ్స్ జరగకుండా భద్రత ఏర్పాట్లను సంబంధిత సిఐలు, డిఎస్పీలు పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలు జారీ చేశారు.

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు భరోసానివ్వాలి

**జిల్లా కలెక్టర్ అంబేద్కర్**

విజయనగరం బ్యూరో, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్



ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు భరోసా నివ్వాలని, తద్వారా వారిలో ఆత్మ స్థైర్యం నింపడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబెద్కర్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భం కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు.అత్యధిక కేసులు నమోదు అయిన స్థానంలో ఆంధ్రప్రదేశ్ నాల్గవ స్థానంలో ఉన్నదని చెప్పారు. ఈ సంవత్సరంలో జిల్లాలో 425 కేసులు నమోదు అయ్యాయని గుర్తుచేశారు. ఎక్కువగా ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వ్యాధి వ్యాప్తి చెందకుండా నిరోధించగలమని అన్నారు. వ్యాధిగ్రస్తులు ఊహాగానాలకు తావులేకుండా క్రమం తప్పకుండా మందులు వేసుకొని పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆయుర్దాయం పెరుగుతుందని చెప్పారు. వ్యాధి బారినపడిన పిల్లలతో కలిసి సహపంక్తి అల్పాహారం తీసుకున్నానని, తద్వారా వాళ్లలో ఆత్మవిశ్వాసం భరోసా ఏర్పడుతుందని అన్నారు. సమాజాన్ని బలోపేతం చెయ్యాలంటే ఇటువంటి కార్యక్రమాలు ఎవరికి వారు సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేసుకోవాలని ఉద్ఘాటించారు.

**బాలలతో సహపంక్తి అల్పాహారాన్ని ఆరగించిన కలెక్టర్..**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిబారిన పడిన విద్యార్థినీ విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ బంగ్లాలో మిగతా 2లో

## విద్యుత్ ఛార్జీల పెంపుతోనే.. బాబు నైజం బట్టబయలు

**జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**

విజయనగరం బ్యూరో, మేజర్‌న్యూస్



విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అధికారంలోకొచ్చిన ఐదు నెలల్లోనే రూ.15,400 కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. ఛార్జీల పెంపుతో బాబు నైజం మరోసారి బయటపడిందన్నారు. ఆదివారం జెడ్పి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు చెప్పిన ష్యూరిటీ ఏమోగానీ ప్రజలపై బాదుడు మాత్రం గ్యారెంటీ అయిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వల్ల రాష్ట్ర ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థిక భారం మోయాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఎన్నిలకు ముందు ఛార్జీలు పెంచనని ప్రజలకు వాగ్దానం చేసిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలోకి తొక్కి ప్రజలకు నరకం చూపిస్తున్నారని విమర్శించారు. ఆరు నెలల్లో రెండు సార్లు ట్రూఅప్ ఛార్జీల పేరిట రూ.15,485.36 కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారంలో ఛార్జీలు తగ్గిస్తానని ఊరు వాడా ప్రచారం చేశారని గుర్తుచేశారు. విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని, ట్రూఅప్ ఛార్జీలు కూడా ఎత్తేస్తామని నాడు బీరాలు పోయిన చంద్రబాబు.. తాను ఏ హామీ ఇవ్వలేదంటూ ఇప్పుడు నిస్సిగ్గుగా బుకాయిస్తున్నారని విరుచుకుపడ్డారు. ప్రజలను మోసం చేయడంలో బాబు బ్రాండ్ అంబాసిడర్ అని ధ్వజమెత్తారు. అధికారం చేపట్టగానే బాదుడే బాదుడు మొదలెట్టిన టిడిపి కూటమి సర్కారు ఒక విఫల ప్రభుత్వమని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వ హయాంతో పోలిస్తే ఇప్పటికే స్కూల్, కాలేజీ ఫీజులు పెరిగాయని, పాల ధరలు మిగతా 2లో

## అప్రమత్తంగా ఉందాం.. ఎయిడ్స్ అరికడదాం

**జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్**



శ్రీకాకుళం, డిశంబరు1, మేజర్‌న్యూస్

ఎయిడ్స్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉందాం.. ఎయిడ్స్ అరికడదాం అని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సందర్భంగా అంబేద్కర్ కళావేదికలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్రమత్తంగా ఉండటంతోనే మహమ్మారిని అంతం చేయగలమని, రక్త మార్పిడి సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎయిడ్స్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎయిడ్స్ పై వివిధ అవగాహన కార్యక్రమాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎయిడ్స్‌పై జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎయిడ్స్ అపోహలు వద్దని చెప్పారు. రక్త పరీక్షలు చేసినపుడు వైద్య సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని అలాగే హెచ్ఐవి పాజిటివ్‌గా గుర్తించిన వారు తప్పని సరిగా చికిత్స తీసుకుంటూ మందులు తీసుకోవాలన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని వ్యాధిగ్రస్తులకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అందులో భాగంగా ఈ ఏడాది హెచ్ఐవి పిల్లల్లో మరియు వ్యాధిగ్రస్తుల్లో మనోధైర్యం ఇవ్వాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్, ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి, ఆర్.సన్యాసి నాయుడు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.బి. మీనాక్షి, డిసిహెచ్ఎస్ డా కళ్యాణ బాబుతో కలసి అల్పాహారం స్వీకరించారు.

### ట్రూ అప్ చార్జీల పేరిట

## ప్రజలపై పెనుభారం



నరసన్నపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

కూటమి ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరిట విద్యుత్ చార్జీలు పెంచేందుకు ప్రయత్నించడం విచారకరమని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నరసన్నపేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఒక్క పైసా విద్యుత్ ఛార్జీలు పెంచమని అనేక సభల్లో, ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే 11,826 కోట్లు విద్యుత్ చార్జీల పెంచేందుకు కార్యాచరణ సిద్ధం చేయడం మోసపూరిత చర్యగా కృష్ణదాస్ అభివర్ణించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని, గత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మిగతా 2లో

### మార్గశిర మాసోత్సవాల

## ఏర్పాట్లను పరిశీలించిన వంశీకృష్ణ శ్రీనివాస్

**భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు -పారిశుధ్యం, త్రాగునీరు, క్యూ లైన్, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి**



విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

మార్గశిర మాసోత్సవాలు పురస్కరించుకొని బురుజుపేట శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో, వెలుపల ఏర్పాట్లను ఆదివారం ఉదయం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పరిశీలించారు. ఆలయ ఈవో శోభారాణి, ఆలయ సిబ్బందితో కలిసి ఆలయ ఆవరణలో, ఆలయ ప్రాంగణంలో, ఆలయంలో వెలుపల, ట్రాఫిక్ సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సాధారణ భక్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏర్పాట్లు చేసినట్లు సిబ్బంది తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఏర్పాట్లపై ఆరా తీశారు. అదే విధంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ, త్రాగునీరు, పారిశుధ్యంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, మిగతా 2లో

# విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలకు ..

(మొదటి పేజీ తరువాయి)

భవనంలోనిలో 7, 774 చదరపు మీటర్ల వైశాల్యం కలిగిన ప్రదేశాన్ని టిసిఎస్ కు మంజూరు చేస్తూ ప్రభుత్వం జారీ చేసింది. 2016లో డల్లాస్ టెక్నాలజీ సెంటర్ తమ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ఈ భవనాన్ని కేటాయించింది. ఇప్పుడు ఇదే భవనంలోని కొంత భాగాన్ని టిసిఎస్ సంస్థకు ఎటువంటి అదనపు రుసుము లేకుండా సబ్ లీజుకు ఇస్తూ ప్రభుత్వం ఉత్తరం జారీ చేసింది. అంతేకాకుండా టిసిఎస్ కార్యకర్తలపాలు త్వరితగతిన ప్రారంభమయ్యేందుకు సంబంధిత అధికారులు అందరూ సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాదులో హైటెక్ సిటీ ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన చంద్రబాబు ఇప్పుడు అదే జోష్ తో రాష్ట్రంలో విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దాలని కృతజ్ఞతలు ఉన్నారు. అందులో భాగంగానే టిసిఎస్ కంపెనీకి రెడ్ కార్పెట్ తో స్వాగతం పలుకుతున్నారు. తొలి దశలో 2000 మంది ఉద్యోగులతో కార్యకలాపాలను ప్రారంభించనుంది. అదనపు నిర్మాణాల కోసం మరొక 1600 చదరపు మీటర్ల కూడా టిసిఎస్ కు ప్రభుత్వం కేటాయించింది. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఋషికొండ పై హిల్ నెంబర్ 1,2 లలో ఐటి పరిశ్రమల ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది. అయితే చాలాకాలం ఈ కొండపై మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో గత ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపకపోవడంతో దిగ్గజ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించడానికి ఆసక్తి చూపలేదు. . ఆ తర్వాత కాలంలో చిన్న చిన్న ఐటీ కంపెనీలు మాత్రమే ఇక్కడికి వచ్చాయి తప్ప పెద్ద కంపెనీలు ఇక్కడికి వచ్చేందుకు మొగ్గు చూపలేదు. కొద్ది కాలం కిందట ఇన్ఫోసిస్ విశాఖ ఐటీ సెజ్ నుంచి కార్యకలాపాలు మొదలుపెట్టింది. తాజాగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఐటీ మంత్రిగా ఉన్న లోకేష్ విదేశాల్లో పర్యటించి ఐటి పరిశ్రమలను మన రాష్ట్రానికి రప్పించేందుకు విశేష కృషి చేశారు. ఆ ప్రయత్నంలోని భాగంగానే టిసిఎస్ విశాఖకు వచ్చిందని చెప్పటంలో ఏ మాత్రం సందేహం లేదు. యాంకర్ ఐటీ కంపెనీగా టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభిస్తే, మరిన్ని ఐటీ కంపెనీలు ఈ ప్రాంతానికి తరలి రానున్నాయి.

### 20, 000 మందికి పరోక్ష ఉపాధి

ఐటీ దిగ్గజ సంస్థ టిసిఎస్ విశాఖలో కార్యకలాపాలు ప్రారంభిస్తే ప్రత్యక్షంగా 10, 000 మందికి, పరోక్షంగా 20 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఋషికొండ ఐటీ పార్క్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ.నరేష్ కుమార్ తెలియజేశారు. టిసిఎస్ రాకతో మరిన్ని ఐటి కంపెనీలు విశాఖకు వస్తాయని దీనివలన అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన చెప్పారు. టిసిఎస్ వంటి ప్రముఖ సంస్థను విశాఖకు రప్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ తీసుకున్న చొరవకు నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా గంటా పుట్టిన రోజు వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు కండువా కప్పి, నృసింహస్వామి వారి చిత్ర పటాన్ని, ప్రసాదాలను అందజేశారు. సాగర్ నగర్‌లోని మొగ దారమ్మ ఆలయంలో అమ్మవారికి గంటా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రుషికొండ వేంకటే శ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, వేద ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయంలో భక్తుల సౌకర్యాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.

### జనం తాకిడి

గంటా ఇంటి వద్ద కార్యకర్తలు, అభిమానుల తాకిడితో కోలా హలంగా మారింది. భీమిలి నియోజకవర్గం, విశాఖపట్నం సిటీతో పాటు పాయకరావు పేట, చోడవరం, అనకాపల్లి తదితర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున జనం ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసానికి తరలి వచ్చారు. వెల్లువలా వస్తున్న వారిని నియంత్రించడానికి ఒకదశలో పోలీసులు రంగంలోకి దిగాల్సి వచ్చింది. వేలాదిగా తరలి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, అభిమానుల అభినం దనలు అందుకుని వారు తీసుకు వచ్చిన కేక్ లను గంటా కట్ చేశారు. గంటాకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వి.ఎం. ఆర్.డి.ఎ. చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యన్నారాయణ పుట్టినరోజు అభినందనలు చెప్పారు.

### భారీ సంఖ్యలో హోర్డింగ్స్

గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా సిటీలో భారీ సంఖ్యలో ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ టాక్ ఆఫ్ ది సిటీగా మారాయి. అభిమానులు, శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు సుమారు 150 హోర్డింగ్స్ ను సిటీ అంతటా ఏర్పాటు చేశారు. ఎయిర్ పోర్ట్ నుంచి తగరపువలస వరకు, అలాగే సిరిపురం, బీచ్ రోడ్డు గంటా జన్మదినోత్సవ హోర్డింగ్స్‌తో పసుపుమయంగా మారాయి. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పెద్దఎత్తున ఫ్లెక్సీలు కట్టారు.

### సామాజిక కార్యక్రమాలు

గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా భీమిలి క్యాంప్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ ప్రారంభించారు. విద్యార్థినులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో గంటా అభిమానులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు భరోసానివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఏర్పాటుచేసిన సహపంక్తి అల్పాహారం క్రార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. సరియైన సమయానికి మందులు వేసుకోవాలని, పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. విద్యాభ్యాసం కొనసాగించాలని అందుకు కావాల్సిన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం సమకూరుస్తుందని భరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో సుమారు 30 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి రాణి పాల్గొన్నారు.

### భారీ ర్యాలీ..

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ కంట్రోల్ ఆధ్వర్యంలో స్థానిక విజయనగరం కాంప్లెక్స్ మొసానిక్ టెంపుల్ నుండి విజయనగరం కలక్టరేట్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిహెచ్ ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఎయిడ్స్ అనేది అవగాహనతోనే అంతమవుతుందన్నారు. ఈ అవగాహన ర్యాలీలో రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ కెఆర్ డి.ప్రసాద్, ఎంఆర్ఎన్ సిసి కెప్టెన్ ఏ.కళ్యణ్ అశోక్ కుమార్, పట్టణ కేంద్రంలో ఉన్న వివిధ నర్సింగ్ కళాశాల విద్యార్థులు,సత్య డిగ్రీ, ఎం ఆర్ డిగ్రీ ,సంగీతం ఎన్‌సిసి విభాగాలు, జిల్లాల లీగల్ సర్వీస్ అథారిటీ, సఖి ఫౌండేషన్ పాల్గొనడం జరిగింది. కాలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహుంచిన ఎయిడ్స్‌పై అవగాహన గీతాలు ప్రేక్షకులను ఆకర్షించాయి. ఎయిడ్స్‌పై తీసుకోవలసిన జాగ్రత్తలపై గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఎయిడ్స్ నియంత్రణ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగస్తు లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం నిమిత్తం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు కెఆర్ డి.ప్రసాదరావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారిణి రాణి, డిసిహెచ్ ఎస్.రాజ్యలక్ష్మి, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వివిధ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపుతోనే.. బాబు నైజం బట్టబయలు

(మొదటి పేజీ తరువాయి)

పెరిగాయని ఇంత దిగజా రుడు పాలన తానెప్పుడూ చూడలేదని దుయ్యబ ట్టారు. నిజాలని చూపిస్తూ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజ లకు చేరవేసే సోషల్ మీడియా సభ్యులపై అక్రమ కేసులు పెట్టి గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆగ్ర హం వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కె.వి.సూర్య నారాయణ రాజు, జైహింద్ కుమార్ పాల్గొన్నారు.

# ట్రూ అప్ చార్జీల పేరిట..

(మొదటి పేజీ తరువాయి)

మేనిఫెస్టోని తూచా తప్పకుండాఅమలు చేసిందని, అయినా ప్రజలు తిరస్కరించారని ప్రజా ఆమోదంతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంఎన్నికల హామీలను, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని, ప్రజా సంక్షేమాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చం నాయుడు గత ప్రభుత్వం వైఫల్యం వల్లే విద్యుత్ చార్జీలు పెరిగాయి అనడం సరికాదన్నారు. రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సంక్షేమానికి కృషిచేయాలని ఇతరులపై నిందలు మోపి తప్పించుకోవడం బావ్యం కాదని, ప్రచారంజక సంక్షేమ పాలన అందించాలని సూచించారు.అధికార మిచ్చిన ప్రజలపై భారం మోపడం భావ్యం కాదన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలుపరుస్తామని అధికారంలోకి వచ్చి ఎన్నికల హామీలను పక్కనపెట్టి కక్ష సాధింపు చర్యలను చేపట్టడం మంచి పద్ధతి కాదని, చిరు ఉద్యోగులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, పాఠశాలలోని వంట కార్మికులపై కూడా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, ఇచ్చిన హామీలు అమలుపరచకపోతే ప్రశ్నిస్తూనే ఉంటామని, సంక్షేమానికి తూట్లు పొడిచే పాలన విడనాడాలని, కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి పాలనపై అభివృద్ధిపై దృష్టి సారించాలని కృష్ణదాస్ అన్నారు. ఈ సమావేశంలోఎంపీపీ ఆరంగి మురళీధర్,కరిమి రాజేశ్వరరావు, చింతు రామారావు, రాజాపు అప్పన్న, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్ ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# మార్గశిర మాసోత్సవాల ..

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మొదటిసారి చేపడుతున్న ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగాలన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమతో అభిషేకం చేసి, హారతి ఇచ్చారు. ఈవో శోభారాణి ప్రసాదం అందజేశారు. అనంతరం వంశీకృష్ణ శ్రీనివాస మాట్లాడుతూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకొని, అమ్మవారి దర్శనం అందరికీ కలిగే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ తిరుమలేశ్వర్ రావు, ఈఈ రమణ, సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా అరకులోయలో విషాదం

## అటవీ శాఖ క్వార్టర్లో న్నానమ్మ, మనవడు అనుమానాస్పద మృతి

**అరకులోయ, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ పట్టణంలోని అటవీ శాఖ క్వార్టర్లో విషాదం చోటు చేసుకుంది. డుంబ్రిగుడ మండలం సోవా గ్రామానికి చెందిన కొర్ర చిలకమ్మ కుటుంబం అటవీ శాఖ క్వార్టర్లులో 8 ఏళ్లుగా నివాసం ఉంటుంది. వీరి కుటుంబం స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం రాత్రి భోజనాలు ముగించుకొని నిద్రకు ఉపక్రమించారు.ఒక గదిలో ఇతర కుటుంబ సభ్యులు నిద్రపోగ మరో గదిలో నానమ్మ చిలకమ్మా,(55) మనవడు నాని(7) నిద్రపోయారు. ఉదయం కుటుంబ సభ్యులు నానమ్మ మనవడిని లేపేందుకు ప్రయత్నించగా వారు విగత జీవులై మృత్యువాత పడి ఉన్నారు. నానమ్మ మనవడు మృతి ఘటనపై అరకులోయ పోలీసులకు కుటుంబ సభ్యులు స్థానికు సమాచారం అందించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రాథమిక దర్యాప్తు చేస్తున్నారు.

# ఋషి కొండ భవనాలను మ్యూజియంగా తీర్చిదిద్దాలి



**జగదాంబ, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్**

గత ప్రభుత్వం నిర్మించి వినియోగంలో లేని ఋషి కొండ భవనాల వినియోగం అంశం పై ఆదివారం విశాఖ పౌర గ్రంధాలయం లో అభిప్రాయ సేకరణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు కన్వీనర్ నరవ ప్రకాశ రావు స్వాగతం పలుకుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ వచ్చి భవనాలను తిలకించి భవనాల వినియోగంపై ప్రజాభిప్రాయ లు.సూచనలు తెలపాలని కోరిన నేపథ్యంలో ఈ రౌండ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు సమావేశం సుమారు ముప్పైమంది పాల్గొన్నారు. ముక్యులు ఆచార్య వి.బాల మోహన్ దాస్.ఆచార్య ఎం ముత్యాలనాయుడుఎ మాజీ శాసన మండలి సభ్యులు ఎం.వి.ఎస్.శర్మ, మంత్రి శ్యాంప్రసాద్, కల్నల్ సుబ్బారావు, కెప్టెన్ కే.యెన్‌నాయుడు, జయశ్రీ సోహన్ హట్టం గాడి, సీనియర్ జర్నలిస్ట్ ఎస్.శివశంకం, కొత్తపల్లి వెంకట రమణ, డా.సీతల్, మేడామస్తాన్, రెడ్డి, వివిధ బౌద్ధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అభిప్రాయాలు తెలిపారు. తక్షణం భవనాలను ప్రజలు తిలకించేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులూ జారీ చేయాలి. వినియోగం కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నిర్మించిన భవనాలు ఏళ్ల తరబడి వినియోగంలోకి తీకపోవడం సబబు కాదు. ప్రజా ధనంతో కట్టిన భవనాలను ప్రజలకే ఉపయోగ పడాలి. సుమారు 27, బ్లాక్‌లు ఉన్న వాటిని ఒక్కో.బ్లాక్‌ని వివిధరకాల కార్యక్రమాలకు కేటాంచాలి. పూర్తి స్థాయి గల మ్యూజియంగా మార్చి. నగరంలో గల వివిధ మ్యూజియంలను ఒక చోట ఉండే విదంగా తీర్చి దిద్దాలి. అందులో బుద్ధిస్తు, కూడా భాగం కావాలి.. సమావేశ మందిరాలలో దేశ విదేశ. సమావేశాల నిర్వహణకు కేటాయించాలి.. కాల పరిమి తికి లోబడిపై అంశాల అమలుకు చర్యలు తీసుకోవాలని వక్తలు అభిప్రాయం తెలిపారు.

## ఎంవీపీలోని తాపేశ్వరం వారి లక్ష్మిగణపతి స్వీట్స్ షాప్‌పై

# ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారుల దాడులు




**విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్**

నగరంలోని ఎంవిపి కాలని టీడీపీ కళ్యాణ మండపం వద్దనున్న తాపేశ్వరం వారి లక్ష్మి గణపతి స్వీట్స్ షాప్, శ్రీ శివరామ స్వీట్స్, స్వీట్ ఇండియా తదితర షాపులపై ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి పలు ఆహర పదార్థాలను, వాటి తయారికి వినియోగించే వస్తువుల ను సీజ్ చేసారు. ఈ మేరకు ప్రాంతీయ నిఘా అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి కొల్లి శ్రీనివాసరావు ఆదివారం మీడియాకి తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పీ ఎన్.మురళీకృష్ణ, ఫుడ్ సేఫ్టీ అధికారి జి.వి.అప్పారావుల నేతృత్వంలోని తనిఖీ బృందాలు ఆయా స్వీట్ షాపులపై దాడులు చేసి వాటిలోని ఆహార పదార్థాల తయారీకి వినియోగించే నాన్ బ్రాండెడ్ నెయ్యి శ్యాంపిల్స్ సేకరించి తనిఖీకి పంపించినట్లు తెలిపారు. వీరందరిపై ఫుడ్ సేఫ్టీ యాక్ట్ 2006 ప్రకారం కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశామన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా నాణ్యతా ప్రమాణాలు, లైసెన్సులు, ఆయా ఆహార పదార్థాల తయారి సమయంలో పాటిస్తున్న ప్రమాణాలు, లేబర్ డిపార్ట్మెంట్ వారి నిబంధనలు, జిఎస్టి తదితర అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఇదే విధంగా నగరం లోని ప్రముఖ ఫుడ్ తయారి కేంద్రాలలో, హొటల్స్‌లో, క్లౌడ్ కిచెన్స్‌లో, ఆకస్మిక తనిఖీలు జరుపుతామన్నారు. ప్రజలకు విక్రయించే సరుకుల విషయంలో అన్ని నాణ్యత, ఆరోగ్య ప్రమాణాలు పాటించాలని, అలా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రజారోగ్యాన్ని పాడుచేసే వారి వ్యాపారాలు సీజ్ చేసి, వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## సంధ్యా మెరైన్స్, వైజాగ్ రన్నర్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో..

# విశాఖ బీచ్‌లో వైజాగ్ మారథాన్



**విశాఖపట్నం, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ :**

సంధ్యా మెరైన్స్, వైజాగ్ రన్నర్స్ సొసైటీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ బీచ్ రోడ్డులో ఆదివారం నిర్వహించిన 'వైజాగ్ మారథాన్' కార్యక్రమం అందర్నీ ఆలోచింపజేసింది. మూడోఏటా దిగ్విజయంగా నిర్వహించిన ఈ మారథాన్ ఇక్కడి పార్క్ హొటల్ నుంచి ప్రారంభమై బీచ్ రోడ్డు వరకు సాగింది. పిల్లా, పెద్దా అనే తారతమ్యం లేకుండా అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. 5.కి.మీ. 3కి.మీ అంటూ వేర్వేరుగా సాగిని ర్యాలీలో సభ్యులు నినాదాలు చేసుకుంటూ పరుగు చేశారు. తెల్లారి 5గంటలకే హాఫ్ మారథాన్ ప్రారంభం కాగా, 5.30కి 10కి.మీ, 6.15కి 5కి.మీ, 6.30గంటలకు 3కి.మీ పరుగు సాగింది. వైజాగ్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా రన్నర్సు ప్రోత్సహించడంతో పాటు విశాఖను ఓ షోకేస్ (సిటీ ఆఫ్ డెస్టినీ)గా చూపెట్టడమే లక్ష్యంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు. ప్రకృతి అందాలతో అలరారుతున్న విశాఖను పర్యాటకంగా కూడా అభివృద్ధి కావాలన్నదే ధ్యేయమన్నారు. ఏపీ పోలీస్, జీవీఎంసీ సహకారంతో విశాఖ ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా, ప్లాస్టిక్ నియంత్రణ నగరంగా, ఎకో ఫ్రెండ్లీగా, సామాజిక బాధ్యతతో చూపెట్టే లక్ష్యంగా ఈ పరుగు నిర్వహించామని వైజాగ్ రన్నర్స్ సొసైటీ కార్యదర్శి కంచేటి శ్రీనివాస్ తెలిపారు.

# ఎయిడ్స్‌ని పారదోలుదాం

## ఆకట్టుకున్న ఏఎంసీ విద్యార్థుల ఫ్లాష్ మ్యాబ్

**విశాఖపట్నం, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ :**



స్టాప్ ఎయిడ్స్.. ముందస్తు చర్యల తోనే ఎయిడ్స్ నియంత్రణ.. టెసు ట్లు చేయించు కోండి.. ఆనం దంగా ఉండండి' అంటూ విశాఖ బీచ్ రోడ్డులో ఆదివారం నిర్వహించిన 'వైజాగ్ మారథాన్' బ్రహ్మాండంగా సాగింది. పెద్ద సంఖ్యలో నగర పౌరులు, చిన్నారులు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు విదేశీయులు సైతం భాగమయ్యారు. వర్షం కూడా కాసేపు తెరిపివ్వడంతో నగర వాసులంతా మారథాన్లో పాల్గొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రా మెడికల్ కళాశాల (ఏఎంసీ) విద్యార్థులు బీచోడ్లోని పార్క్ హెరిటల్ నుంచి వైఎంసీఏ వరకు అవగాహనా కార్యక్ర మం నిర్వహించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. పి.శివానంద ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్య జీవనాన్ని అలవాటు చేసుకోవడం ఎంతో అవసరమని సూచించారు. విద్యార్థులు చేపట్టిన ఫ్లాష్ మాబ్ అందర్నీ ఆకట్టుకుంది.

# ఊట గెడ్డ వద్ద ప్రధాన పైపులైనుకు మరమ్మత్తులు

**విజయనగరం టౌన్, డిసెంబరు 1, మేజర్‌న్యూస్**



నగరంలోని ఊట గెడ్డ వద్ద ప్రధాన పైపులైను లీక్ అయిన నేపథ్యంలో విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో సిబ్బంది హుటాహుటిన మరమ్మతు పనులు చేపడుతున్నారు. పైపులైను లీక్ అయిందన్న విషయం తెలిసిన వెంటనే కమిషనర్ పల్లి నల్లనయ్య స్పందించి యుద్ధ ప్రాతిపదికన సిబ్బందికి అక్కడకు పంపించి పైప్లైన్ మరమ్మత్తులను తక్షణమే చేపట్టే విధంగా ఆదేశాలు ఇచ్చారు. దీంతో సిబ్బంది ఊటగెడ్డ వద్దకు చేరుకుని అక్కడ పైప్లైన్ పనులను చేపడుతున్నారు. మరమ్మతు పనులు పూర్తయిన తక్షణమే ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా జరుపుతామని అధికారులు తెలియజేశారు. ప్రధాన పైప్ లైన్ మరమ్మతుల కారణంగా అద్దేపల్లి వారి వీధి, కమ్మ వీధి, కొనిశ వీధి, కోరాడ వీధి, తుపాకులు వీధి, కాటవీధి,చిక్కాల వీధి, మేదర వీధి, కంటుభుక్త వారి వీధి, లంక వీధి, రాజీవ్ నగర్ కాలనీలలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని త్వరలోనే పైపులైను మరమత్తు పనులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహనా ర్యాలీ

**కొత్తవలస, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్**




వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాది కారి డా "గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పిహెచ్సి సిబ్బంది, డా " బి. ఆర్. అంబేద్కర్ గురుకులం బాలికల విద్యార్థినిలు తో ఎయిడ్స్ పై అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు ఈ. ఓ. నరసింహారావు తెలిపారు.2024 థీమ్ " టేక్ ది రైట్స్ పాత్ " నినాదం తో ర్యాలీ నిర్వహించారు. వైద్యాదికారి మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణ మన చేతుల్లో ఉందని , ఎయిడ్స్ నివారణకు ప్రజలు భాగస్వామ్యం అవసరం అని, నివారణే మార్గం అని,అపరిచితులతో శృంగారం, రక్తమార్పిడి, కలుషిత సిరెంజ్లు తో ఒకరి నుండి మరొకరికి సోకే ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహనా కలిగి ఉండాలని,ఎయిడ్స్ పై విస్తృత ప్రచారం చేయాలనీ తెలిపారు. ఎయిడ్స్ రోగులు పట్ల వివక్ష చూపరాదని, వారిని సమాజంలో ప్రేమ తో ఆప్యాయత చూపించాలని తెలిపారు.ఎయిడ్స్ హెచ్. ఐ. వి. వల్ల వస్తుందని,ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకొనే వ్యాధి అని,లిచేయి చేయి కలుపుదాం -ఎయిడ్స్ ని అరికడదాం.లిఎయిడ్స్ భాధితుల్లో ధైర్యాన్ని నింపుదాం -ఎయిడ్స్ పై అవగాహనా కల్పిద్దాం నినాదాలు తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హెచ్. వి. పద్మావతి, హెచ్. ఎస్. ఈశ్వరావు, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్స్ సత్యారావు, ఈశ్వరరావు, స్టాఫ్ నర్సస్ రోజా, దీప, ఎమ్. ఎల్. హెచ్. పి. లు, ఏ. ఎన్. ఏమ్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# కుడి, ఎడమ కాలువలద్వారా సాగునీటి సరఫరా నిలుపుదల

**గరుగుబిల్లి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్**



తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలోని కుడి ఎడమ కాలువల ద్వారా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సరఫరా చేసిన సాగునీరును ఇరిగేషన్ శాఖ అధికారులు నిలుపుదల చేశారు. పాత రెగ్యులేటర్ పరిధిలో ఈఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కుడి, ఎడమ, కాలువల ద్వారా కాలువల పరిధిలోని ఆయా గ్రామాలకు సాగునీరు సరఫరా చేశారు. అయితే కాలువల పరిధిలోని గరుగుబిల్లి , జియ్యమ్మవలస, వీరఘట్టం, వంగర, మండలాల్లోని ఆయా గ్రామాల్లో రైతులు వరి పంట కోతలు ప్రారంభించడంతో కుడి, ఎడమ, కాలువల ద్వారా సరఫరా చేస్తున్న సాగునీటిని నిలుపుదల చేశామని ఇరిగేషన్ శాఖ ఏఈ డి వి రమణ తెలిపారు. కాలువల పరిధిలోని ఆయా గ్రామాల్లోని సాగునీటి చెరువులను నిల్వ చేసుకునేందుకు నీరు సరఫరా చేయాలని రైతులు కోరిన ప్పటికి బంగాళాఖాతంలో ఏర్పడిన పెంగల్ తుఫాన్ కారణంగా కుడి, ఎడమ కాలువల ద్వారా సరఫరా చేస్తున్న సాగునీటిని నిలుపుదల చేశామని పేర్కొన్నారు.

# ప్రకటనలకే పరిమితం కాకుండా దాన్యం కొనుగోలు చేయాలి

## – డిసెంబర్ 2,3 తేదీలలో ధర్నాలలో పాల్గొనండి– రైతులకు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ఎ. పి. కౌలు రైతుల సంఘం పిలుపు

**సీతానగరం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్**

ప్రకటనలకే పరిమితం కాకుండా దాన్యం కొనుగోలు చేయాలని రైతులకు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ఎ. పి. కౌలు రైతుల సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు వి. క్రిష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి కె. ప్రభాకర రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడా రాజీ పడేదిలేదని, ప్రతిగింజ దాన్యం కొంటామని, తేమ శాతం 25 ఉన్నా ధాన్యం కొంటామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ మాటలు ప్రకటనలకే పరిమితం అవుతున్నారని. తుఫాన్ ప్రభావంతో రైతులు దాన్యాన్ని ఆరబెట్టే అవకాశం లేక అమ్మేందుకు సిద్దపడితే తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉన్నదని కొనుగోలు కేంద్రాల దగ్గర ప్రభుత్వ సిబ్బంది రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని. డెల్టా జిల్లాలలో చాలా చోట్ల దాన్యం కొనుగోలు ప్రభుత్వ అధికారుల వైఫల్యంతో రైతులు, కౌలురైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. రైతులకు అవసరమైనన్ని గోనెసంచులు అందుబాటులో ఉండటం లేదు, రవాణాలో ఇబ్బందులు ఉన్నాయి. రవాణా ఇబ్బందులు దాటుకొని మిల్లుల దగ్గరకు చేరిన వాహనాలు అన్లోడింగ్ కావడం లేదు. అన్లోడింగ్ కొరకు రైతులు మిల్లుల దగ్గర రెండు, మూడు రోజులు పదిగాపులు కాయవలసి వస్తోంది అని ఈ బాధలు భారించలేక రైతులు తక్కువ ధరకే ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకోవలసి వస్తోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి దాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరుతూ డిసెంబర్ 2, 3 తేదీలలో గ్రామ, మండల కేంద్రాలలో సమస్య ఉన్న అన్ని చోట్ల రైతులు కౌలు రైతులు ముందుకు వచ్చి ధర్నాలతో ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుచేత రైతులందరూ ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు వై. రాధాకృష్ణ,ఎం. హరిబాబు తదితరులు పాల్గొన్నారు

# ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల అసమానతలు తొలగాలి

## – రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు



**పార్వతీపురం రూరల్, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్**

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల సమాజంలో ఉండే అసమానతలు తొలగాలని, అప్పుడే వ్యాధులను నియంత్రించగలమని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు పేర్కొన్నారు.ఎయిడ్స్ మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని జిల్లా ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు. ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ఎయిడ్స్ బారిన పడిన వ్యక్తులకు సహాయక వాతావరణాన్ని పెంపొందించాలని ఆయన సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్బంగా ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. విరాలినో జెండా ఊపి న్యాయమూర్తి ప్రారంభించారు.కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్.టి.సి బస్టాండ్ మీదుగా ర్యాలీ కొనసాగింది. ఒక్కో ఏడాది ఒక్కో నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ,ఈ ఏడాది హక్కుల మార్గాన్ని తీసుకోండి నినాదంతో వైద్య ఆరోగ్య శాఖ అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఎయిడ్స్ మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మానవ హక్కులను సమర్ధించడం, ప్రాముఖ్యతనుతెలియ జేయడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇది ప్రజల హక్కులను ఉల్లంఘించే చట్టపరమైన మరియు సామాజిక అడ్డంకులను తొలగిస్తుందని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో ఐటిడీఏ ప్రాజెక్ట్ అధికారి అశు తోష్ శ్రీవాస్తవ, జిల్లా లెప్రసి,ఎయిడ్స్,టీబి నియంత్రణాధికారి డా. యం.వినోద్ కుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారి డా.టి. జగన్మోహన్ రావు, ఇతర వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎన్.ఎస్.ఎస్, ఆర్.ఆర్.సి వాలంటీర్లు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాళికాదేవి అమ్మవారికి పంచామృత అభిషేకాలు



### - తరలివచ్చిన భక్తజనం

పూసపాటిరేగ, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

మండలంలోని పురాతన ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ మహంకాళి కాళికాదేవి అమ్మవారి ఆలయంలో పంచామృతాలతో కూడిన అభిషేకాలను ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మాపల్లి కామేశ్వర శర్మ ఆదివారం నిర్వహించారు. కార్తీక మాసం తో పాటు అమావాస్య కలయికతో వచ్చిన ఆదివారం తో కూడిన అమ్మవారికి విశేష పర్వదినం కావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. దీనితో కాళికాదేవి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు కుంకుమార్చనలను నిర్వహించేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, గంధం వర్ణాలతో కూడిన సుద్దోదక స్నానాన్ని ప్రధాన అర్చకులు కామేశ్వరి శర్మ నిర్వహించారు.పంచామృతాలతో కూడిన అభిషేకాలను కూడా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నూతన వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలను నిర్వహించారు.వివిధ పుష్పాలతో ప్రత్యేకించి అలంకరించంగా, అమ్మవారికి కుంకుమార్చనతో లలిత సహస్రనామాలతో పాటు దేవి ఖడ్గమాలను నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పాలతో పాటు నక్షత్ర హారతిని అందించడంతో భక్త జనావళి పునీతమయ్యారు.

# విశిష్ట సేవలు అందించిన కొప్పుల వెలమ నాయకులు సన్మానం



బొబ్బిలి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

కొప్పుల వెలమ సేవా సంఘం బొబ్బిలి భవనం నిర్మాణం చేసి కొప్పుల వెలమజాతికి అంకితం చేసిన నాయకులు, కులమునకు విశిష్టమైన సేవలు కొప్పల వెలమ సేవా సంఘం నాయకులు ఆదివారం సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గత ఐదు సంవత్సరాలు చేసిన శ్రీ డాక్టర్ కర్రీ సత్యనారాయణ, శ్రీ బలగ సాయి కృష్ణ, శ్రీ కోరుపల్లి రమణయ్యకి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సన్మాన కార్యక్రమం నకు సంఘం అధ్యక్షులు లచ్చి పత్తినీ జగన్నాథం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులు శ్రీ గొట్టాపు కృష్ణ మూర్తి , మారడ అప్పారావు, తెంటు సత్యం నాయుడు, పెద్దింటి రామినాయుడు, బొమ్మి కాశీ విశ్వనాదం, కొల్లి రామారావు, వంగపండు శ్రీరాములు నాయుడు, పోల వెంకట అప్పలనాయుడు, బొబ్బిలి కొప్పల వెలమ సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు,వాలేటి తవిటి నాయుడు, ఎల్.కూర్మీ నాయుడు, దత్తి శివరాం నాయుడు, బొమ్మి తిరుపతి రావు, బలగ సింహాచలం, గంట సత్యనారాయణ, అల్లు శంకర రావు, రెడ్డి కృష్ణ మూర్తి, రెడ్డి దామోదర రావు, తాన్న వెంకటరమణ, మార్పిన చిన అప్పల నాయుడు, నడిమింటి జోగి నాయుడు, కోట ప్రకాశ్ గారు మరియు అధిక మొత్తము లో కొప్పలవెలమ బంధువులు హాజరయ్యారు.

# ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి



### – సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ

బొబ్బిలి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

ఎయిడ్స్‌పై భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని మండల న్యాయ సేవా చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బొబ్బిలి మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ కమ్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్.అరుణ శ్రీ అధ్యక్షతన హెచ్ఐవి/ఎయిడ్స్ నిర్మూలన మరియు నివారణ చర్యలపై న్యాయపరమైన అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సి సూపరింటెండెంట్ శశిభూషణరావు, సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు: ఎస్సై వెలమల ప్రసాదరావు

రామభద్రపురం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్



గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెలమల ప్రసాదరావు ఆదివారం పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా బెల్ట్ షాపులు నిర్వహించిన బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఇప్పటికే గ్రామాల్లో ప్రత్యేకంగా నిఘాఏర్పాటు చేశామని అన్నారు రోడ్డు ప్రమాదంలో నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ముఖ్యంగా మద్యం తాగి వాహనలునడిపితే కేసులు నమోదు చేస్తామని అన్నారు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని మైనర్లు వాహనం నడిపితే ప్రమాణం జరిగితే వారీయొక్క తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని అన్నారు ద్విచక్ర మొహం దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సి బుక్కు డ్రైవర్ లైసెన్సు హెల్మెట్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఆయన తెలిపారు గంజాయి రవాణా చేసిన వినియోగించిన చర్యలు చేపడతామని ఇందులో భాగం కొట్టెక్కి దగ్గర చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు నిత్యం గంజాయి నివారించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు గంజాయి అక్రమ రవాణా పై ఎవరైనా సమాచారం ఇస్తే వారి యొక్క పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు మహిళలపై లైంగిక దాడులు చేసినా వారిపై కేసు నమోదు చేస్తాం అన్నారు ఇందులో భాగంగా సంకల్పం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# ఎయిడ్స్ డే ర్యాలీ పాల్గొన్న డాక్టర్స్




లక్కవరపుకోట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

లక్క వరపుకోట మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రవీణ్ కుమార్ అనిల్ కుమార్ ల ఆధ్వర్యములో ఆదివారము ప్రపంచ ఎయిడ్స్ డే ర్యాలీ ని సిబ్బంది నిర్వహించారు ఎయిడ్స్ వ్యాధి కి కారణాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను నినాదాలుగా తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న వ్యాధుల్లో ఎయిడ్స్ కూడా ప్రమాదకరమైన వ్యాధి అని ఈ వ్యాధి సోకినా వ్యక్తికి వెంటనే మరణం సంభవించక పోయిన వ్యాధి నిరోధక శక్తీ తగ్గి పోయి కొన్నాళ్ళకు మరణిస్తారని దీనికి నివారణ ఒక్కటే మార్గం అన్నారు ఈ వ్యాధి సురక్షితం కానీ లైంగిక సంబంధాలు వలన వ్యాధి సోకిన వారి రక్తం ఆరోగ్య వంతుని శరీరం లోకి వెళ్లినా వ్యాధి సోకుతుంది అని ఇది ఒకరి నుంచి ఇంకొకరికి ముచుకోవడము కల్సి తిరగడం మాట్లాడ టము ద్వారా సోకదు అని వ్యాధి సోకినా పౌష్టిక ఆహారం తీసుకుంటూ వైద్య చికిత్స ద్వారా జీవిత కాలాన్ని పెంచుకుని జీవించ వచ్చు అన్నారు వ్యాధి సోకిన వారితో ఒక్క లైంగిక సంబంధం తప్పితే మిగిలిన అన్ని విధాలా కలిసి జీవించ వచ్చును అని కుటుంబం యొక్క అండ ప్రేమ ఉంటే వారు ఎక్కువ కాలం బ్రతుకు తారు అన్నారు సురక్షిత లైంగిక చర్యలు ద్వార ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చని తెలిపారు.

# అయ్యప్ప స్వాములకు అన్న సమారాధన

### -ఏటా జరిపిస్తున్నా ఫార్మా సిస్ట్ నాగేశ్వర రావు



తెర్లాం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

అయ్యప్ప స్వామి దీక్షలు చేపట్టిన భక్తులకు ప్రతీ ఏటా వారికి బిక్ష (అన్న సమారాధన) చేయడం స్థానిక గ్రామానికి చెందిన ఫార్మా సిస్ట్ నర్సుపల్లి నాగేశ్వర రావు ఆనవాయితీగా చేస్తున్న ఆచారంగానే చెప్పవచ్చు.అందులో భాగంగానే శనివారం జరిగిన అయ్యప్ప స్వామి భక్తులకు నిండు మనసారా బిక్ష పెట్టారు. దీక్ష లు చేపట్టిన భక్తులకు ఇలాంటి కార్య క్రమం చేపట్టి ఆ అయ్యప్ప స్వామి అనుగ్రహాన్ని కి పాత్రులు కావాలనే కోరిక తో చేస్తున్న అన్న సమారాధన కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది. అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాములు అతనిని అభినందించి దీవించారు. వారితో పాటు పలు గ్రామాల నుంచి వారి బంధువులు స్నేహితులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహనా ర్యాలీ



బాడంగి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారుల ఆదేశాల మేరకుఆదివారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి మెయిన్ రోడ్ మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు జూని యర్ కళాశాల వరకు ప్రజలకు విద్యార్థిని, విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన, చైతన్యాన్ని కలిగించే విధంగా విద్యార్థులు వైద్య సిబ్బందితో కలిసి నినాదాలు చేస్తూ అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నాగేశ్వరరావుమాట్లాడుతూ ఎయిడ్స్ రోగులు తప్పనిసరిగా క్రమం తప్పకుండా ఏ ఆర్ టి మందులు వాడాలని వారి జీవితకాలం పెంపొందించుకోవాలని అన్నారు.ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఆయనతోపాటు ఐ సి టి సి కౌన్సిలర్ బి. భాను మూర్తి ఎల్.టి సోమేశ్వర రావు,కే గోవిందరావు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుజల్లుయినా సరదాగా ఏజెన్సీలో టూరిస్టులు





సీతంపేట, డిశంబర్ 1, మేజర్‌న్యూస్

తుఫాన్ ప్రభావం తో ఆదివారం అడపా దడపా అపుడప్పుడు చిరుజల్లు పడుతున్నప్పటికి సీతంపేట కు టూరిస్టులు రాక తగ్గలేదు. ఎన్ టి ఆర్ ఎడ్వంచర్ పార్కు వద్ద బోటు షికారు, 5డి థియేటర్, ఊయల, ట్రెకింగ్ బ్రిడ్జిపై నడక, సైకలింగ్,బుల్ రైడ్ గేమ్, మెట్టుగూడ జలపాతాలు వద్ద స్నానాలూ తో టూరిస్టులు సంతోషంగా గడిపారు. అలాగే ఆదలి వ్యూపాయింట్ ను సందర్శకులు సరదా గా గడిపారు సాయంత్రం ఎన్ టి ఆర్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన స్టేజ్ పై డాన్స్ లుతో యూత్ అలరించారు.

# జనసేన పార్టీ నాయకురాలుకి శుభాకాంక్షలు అందించిన బోనంగి



తెర్లాం, డిసెంబరు 1, మేజర్‌న్యూస్

జనసేనా జిల్లా ఇంచార్జీ నాయకురాలు తూర్పు కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పాలవలస యశస్వి నీ ఈ మండలం ఎన్. బూర్జ వలస గ్రామ యూత్ లీడర్ బొనంగి సాయి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఆదివారం ఆమెను విజయనగరంలో కలసి అభినందించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమెకు మాట ఇచ్చానని ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె తనకి సూచించారని అందుకు నావంతు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆమెకు వివరించినట్టు తెలిపారు.

# దైవ దర్శనంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

కురుపాం మండలం, మొండెంఖల్లు గ్రామంలో వెలసివున్న శ్రీశ్రీశ్రీ భువనేశ్వరి సమేత మరకత నీలకంటేశ్వర స్వామిని కురుపాం శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ శ్రీమతి తోయక జగదీశ్వరి ఆదివారం దర్శించుకున్నారు. కార్తీకమాసం చివరి రోజు కావడంతో శ్రీ శ్రీ శ్రీ భువనేశ్వరి సమేత మరకత నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానంలో రుద్రాభిషేకం నిర్వహించి, జగన్నాథ స్వామి వారి దేవస్థానం మరియు శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శంబరలో రోడ్డు వైండింగ్‌కు ఏమైనా ఆదేశాలు ఉన్నాయా..?

- లేదా అనధికార వైండింగ్ చేపడుతున్నారా..?- ఆదేశాల్లేకుండా ఇళ్లను , నిర్మాణాలను కూల్చేందుకు ఎందుకు తెగబడుతున్నారు.?- అనధికారిక వైండింగ్ లకు ఎవరు బాధ్యత వహిస్తారు.?- నివాస ప్రజలకు జరిగిన నష్టాన్ని ఎవరు పూడిస్తారు.?- ఇందుకు పి ఆర్ ఇంజనీరింగ్ శాఖ బాధ్యత వహిస్తుందా.?
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి వద్దంటున్న నివాస గృహ ప్రజలను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు.?




మక్కువ, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

సాలూరు నియోజకవర్గం పరిధిలో గల శంబర గ్రామంలో గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఇచ్చిన అభివృద్ధి నిధులతో చేపడుతున్న రోడ్డు పనుల్లో రాజకీయ కక్షలు రోజు రోజుకి జటిలమవుతున్నాయి. ఏ విధమైన అధికార ఆదేశాలు లేకుండా అనధికారంగా రోడ్డు వైండింగ్లు చేపట్టేందుకు స్థానిక నాయకులు తెగబడుతున్నారు. ఇక్కడ ప్రధాన వీధిలో జరుగుతున్న రోడ్డు పనుల్లో భాగంగా రోడ్డు వైండింగ్ పేరుతో ఇళ్లను సైతం తొలగించేందుకు వెనుకాడడం లేదు. వాస్తవానికి శంబర రోడ్డే పనులకు వైండింగ్ చేసేందుకు ఏమైనా అధికార ఆదేశాలు ఉన్నాయా.? అని ఇక్కడ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికార ఆదేశాలు ఉంటే.? నోటీసులు జారీ చేసి వైండింగ్ చేస్తే తమకు ఏ విధమైన అభ్యంతరం లేదని ఇక్కడ నివాస ప్రజలు స్పష్టం చేస్తున్నారు. కానీ అనధికారిక వైడింగ్ లతో నివాస ప్రజలను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మరో ప్రశ్న వ్యక్తం అవుతుంది. అనధికారిక వైండింగ్ చేపడితే అక్కడ జరిగిన నష్టానికి పి ఆర్ ఇంజనీరింగ్ శాఖ బాధ్యత వహిస్తుందా.? అని ఇక్కడ నివాస ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పనులు మంజూరు చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి వారు ఏ విధమైన వైండింగ్ చేపట్టరాదని స్పష్టంగా చెబుతున్నప్పటికీ , పదేపదే ఇక్కడ నివాస ప్రజలను వత్తిడి చేసి మరి నిర్మాణాలను తొలగించేందుకు పూనుకుంటున్నారు. అనధికారిక వైండింగ్ లు చేపడితే అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని ఇక్కడ ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి జోక్యం చేసుకొని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి తమను ఆదుకోవాలని ఇక్కడ నివాస ప్రజలు కోరుకుంటున్నారు.

# మండలములో ధాన్యం కొనుగోలుకు 8 క్లస్టర్ ఏ ఓ

లక్కవరపుకోట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

మండలంలో ధాన్యం కొనుగోలు 8క్లస్టర్స్ లో 5 ఏజెన్సీ ల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుంధీ అని ఎల్ కోట మండల వ్యవసాయ అధికారిని స్వాతి కుమారి అన్నారు ఇందులో 4 క్లస్టర్స్ ఎల్ కోట ఎల్ కె ఎస్ పురం రంగరాయపురం పరిధిలో కి అలాగే మిగతా వి 4 ఎఫ్ పీ ఓ పరిధిలో కి వస్తాయి అని తెలిపారు ధాన్యం కొనుగోలు లో రైతులు తనకి నచ్చిన మిల్లు ఎంచుకునే అవకాశం ఉంది అని అలాగే రైతులు ధాన్యం పంపి వాళ్ళు వెలుముద్ర వేసి ఎఫ్ టి ఓ జనరేషన్ అయిన 48 గంటల లోపు ధాన్యం 80కేజీ బస్తాకి (సాధారణ రకం ) 1840 రూపాయలు చొప్పున డబ్బులు రైతులు ఖాతాలో జమ అవుతాయి అన్నారు అలాగే ధాన్యం డబ్బులు తో పాటు గోనెసంచులు, హమాలీ అలాగే రవాణా కి కూడా ప్రభుత్వం మే డబ్బులు చెల్లిస్తుంది అని ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ఇవ్వాలని దళారుల కి అమ్మి మోసపోవద్దు అని ఈ వకాశంని రైతులు అందరు ఉపయోగించుకోవాలి అని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యములో శనివారం జమ్మదేవిపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు ఆమె తెలిపారు తుఫాన్ కారణంగా వర్షాలు కురుస్తున్న కారణంగా వరి కోతలు కోయవద్దు అని కోసిన వాటిని కుప్పలు గా పేర్చుకోవాలని పనలు నీటిలో మునిగి పోకుండా గట్ల పై ఆరబెట్టుకో వాలని ఆమె సూచించారు.

# ఫెంగల్ తుఫానుతో రైతులు బేజారు

### -అంది వచ్చిన పంట తడిసి ముద్దవుతుంది



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

ఫెంగల్ తుఫాన్ కారణంగా మండలంలో గిరిజన రైతుల్లో ఆందోళన మొదలైంది. చేతికి అంది వచ్చిన పంట అకారణంగా వచ్చిన తుఫాన్ తో పాడైపోతుందని గుర్తించి ముందు జాగ్రత్త చర్యగా వరి చేలు భద్రపరుచుకుంటున్నారు.పొలాల్లో ఉన్న వరి పంటను కొంతమంది రైతులు కల్లాలకు తీసుకువచ్చి నూర్పులు చేపడుతున్నారు. గుమ్మలక్ష్మీపురం,కేదారిపురం తాడికొండ, దుమ్మంగి, దుడ్డు ఖల్లు తదితర ప్రాంతాల్లో రైతులు పొలాల్లో బిజీగా కనిపిస్తున్నారు.

# మంచుదుప్పటి కప్పుకున్న ఏజెన్సీ

### - ఇబ్బందుల్లో వాహనదారులు, పాదచారులు



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

శీతాకాలం వచ్చిందంటే చాలు గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ అంతట మంచు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఇందులో భాగంగానే ఏజెన్సీలో గత వారం రోజుల నుండి ఉదయం 9 గంటల వరకు ముంచు ఎక్కువగా కురుస్తుంది. మంచు ప్రభావం ఎక్కువగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మంచు ప్రభావం కారణంగా గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు ఉదయం, సాయంత్రం వేళల్లో బయట తిరగరాదని వైద్యులు సూచిస్తున్నారు. మంచుతో జలుబు, దగ్గు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట, లక్కగూడ, తాడికొండ,రెల్ల, కేదారిపురం తదితర ప్రాంతాల్లో మంచు ఎక్కువగా కురిసింది.

# హైందవ శంఖారావం విజయవంతం చేయాలి

### - విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి సత్యనారాయణ

రావికమతం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్



హిందూ దేవాలయాలను ప్రభుత్వ చలన నుంచి విముక్తి చేయాలన్న డిమాండ్ తో నిర్వహించనున్న హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి ఓలేటి సత్యనారాయణ కోరారు. బుచ్చయ్యపేట మండలం కోమల్లపూడి గ్రామంలో ఆదివారం నిర్వహించిన విశ్వ హిందూ పరిషత్ సమరసత సేవా ఫౌండేషన్ సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాల నిర్వహణలో ప్రభుత్వ పెత్తనం విరమించుకోవాలని గత కొంతకాలంగా విశ్వహిందూ పరిషత్ వివిధ రకాలుగా నిరసనలు తెలుపుతుందన్నారు. అలాగే వివిధ ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇస్తూనే వస్తుందన్నారు. అయినప్పటికీ హిందూ దేవాలయలపై ప్రభుత్వాలు పెత్తనం చె లాయిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా జనవరి 5న విజయవాడలో హైందవ శంఖారావం నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి హిందువు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు మేడివాడ నుంచి బుద్దిరెడ్డిపాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# డిసెంబర్ నెలలో అన్ని బియ్యం కార్డులకు కిలో కందిపప్పు



### - తహసిల్దార్ బి.వెంకటరమణ

రావికమతం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

మండలంలో అన్ని బియ్యం కార్డులకు డిసెంబర్ నెల కు ఒక కిలో కందిపప్పు చొప్పున ప్రభుత్వం కేటాయించిందని తాసిల్దార్ బి. వెంకటరమణ తెలిపారు మండలంలో 22,911 రేషన్ కార్డులు గాను సరిపడ కందిపప్పును ఇప్పటికే రేషన్ డిపోలకు తరలించడం పూర్తయిందన్నారు . మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ఆపరేటర్ నుంచి ప్రతి ఒక్క రేషన్ కార్డు వినియోగదారు కందిపప్పు కిలో 67 రూపాయలు చెల్లించి తీసుకోవాలని ఆయన చెప్పారు. అలాగే ప్రతి రేషన్ కార్డుకు అర కిలో పంచదారను కూడా మొబైల్ యూనిట్ డిస్ట్రిబ్యూషన్ ఆపరేటర్ ద్వారా సరఫరా చేస్తున్నామని ఆయన చెప్పారు.

# సాంస్కృతిక వైభవం.. కృష్ణవేణి సంగీత నీరాజనం

## - అరసవల్లిలో మార్మోగిన కర్ణాటక సంగీతం



నరసన్నపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ దేవస్థానంలో ఆదివారం కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం సాంస్కృతిక వైభవంతో సాగింది. కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ సాంస్కృతిక వారసత్వాన్ని ఈ సంగీత కార్యక్రమం ప్రతిబింబిస్తుందని, ఈ సంగీత విందును ఆస్వాదించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో ప్రఖ్యాత కళాకారులు విదుషి.మండ సుధారాణి బృందం గాత్ర కచేరి (కర్ణాటక శాస్త్రీయ సంగీతం), వయోలిన్-డాక్టర్ మావుడూరు సత్యనారాయణ శర్మ , మృదంగం ఎం శ్రీధర్, ఘటం-మావు డూరు సూర్యప్రసాద్ రావు తదితరులు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. వాతాపి గణపతిం..ఎందరో మహాను భావులు.. వంటి కీర్తనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమాన్ని పర్యాటక మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ తరపున చందర్ నాయక్ మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, ఆర్డీవో సాయి ప్రత్యూష, అరసవల్లి దేవస్థానము డిప్యూటీ కమిషనర్ వై భద్రాజి, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణ అవగాహనతోనే సాధ్యం

## - జె సి రాజు

బొబ్బిలి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్




ఎయిడ్స్ నియంత్రణ అవగాహన తోనే సాధ్యమని , యువత హెచ్ఐవి పై అవగాన పెంపొందించుకోవాలని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం స్థానిక బాల బాలికల వసతి గృహం లో ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసరావు నిర్వహించారు. ఈసందర్భంగా వసతిగృహ విద్యార్థినులు , రోటరీ సభ్యులు ఎయిడ్స్ వ్యాధివలన అసువులు బాసిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు జె సి రాజు మాట్లాడితూ హెచ్ ఐవి బారిన పడటానికి ప్రధానంగా విచ్చలవిడి శృంగారం , శృంగార విషయంలో తగు జాగర్తలు తీసుకోక పోవటం, రక్త మార్పిడి ద్వారా , సూదులు ద్వారా వ్యాపిస్తున్నదని అన్నారు. కాబట్టి ఒకవ్యక్తి ఒక భాస్వామినే కలిగి ఉండాలని ఒకవ్యక్తి అనేక మందితో లైంగిక కార్యకలాపాలు జరపడం వాటి బారిన పడటానికి కారణ మవుతున్నదని అన్నారు. మంచి అలవాట్లతో చదువుపై దృష్టి పెట్టి ఉన్నతమైన ప్రవర్తనను అలవాటు చేసుకోవాలని కోరారు. నిశబ్దాన్ని వదలి ఎయిడ్స్ గురించి చర్చించి అవగాహన పెంపొందించుకోవాలని ,జీవితాలను క్రమబద్ధంగా ఉంచుకోవాలని కోరారు.పూర్వ అధ్యక్షులు జి శ్రీనివాస రావు పూర్వ కార్యదర్శి శ్రీ హరి, కె. రామకృష్ణ, కృష్ణ మోహన్ వసతి గృహ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలకు తెలుగుదేశం కార్యకర్తల సిద్ధం కావాలి

## - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చింతల రామకృష్ణ




రామభద్రపురం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

ఈనెల ఎనిమిదో తేదీన జరుగునున్న సాగునీటి ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ సూచించారు ఆదివారం ఉదయం పార్టీ కార్యాలయం విలేకరులతో మాట్లాడుతూ మండలం ఉన్న అన్ని నీటి సంఘం లు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయడంతో తెలుగుదేశం కార్యకర్త ఐకమత్యంతో పనిచేసిసాగునిటీ సంఘాలను కైవసం చేసుకోవాలని ఆయన అన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తుందని అన్నారు సూపర్ శిక్ష లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ ఉచిత గ్యాస్ కనెక్షన్ మహిళకు ఉచిత బస్సు సౌకర్యం వంటి కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన అన్నారు రైతన్నకు తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు రైతులకు పెట్టుబడి సాయం కింద త్వరలోనే 20 వేల రూపాయలు రైతు ఎకౌంట్లో వేయడానికి చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు ఎన్నికలు ఇచ్చినామీలన్నీ అమలు చేయడానికి కూటం ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు వైసీపీ పరిపాలనలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కుంటిపడిపోయాయని అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయని ఆయన విమర్శించారు అనుభజలైన చంద్రబాబు నాయుడు వాటిని అధికమించడమే కాకుండా ప్రజలకు మేచ్చే విధంగా పరిపాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు ముఖ్యంగా బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన సారధ్యంలో నియోజకవర్గంలో అంతా అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు నియోజవర్గానికి8 కోట్లు అభివృద్ధి పనులు మంజూరు చేశారని గ్రామపంచాయతీలో సిసి రోడ్లు డ్రైనేజీలు కాలువలు మంజూరు చేశారని ఆయన అన్నారు.

# ప్రణాళికతో చదివితే పోటీ పరీక్షలలో విజయం సాధ్యం

సంతబొమ్మాళి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్




చక్కని ప్రణాళికతో చదివి తే పోటీ పరీక్షలలో విజయం సాధించవచ్చునని ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అన్నారు. బోరుభద్ర ఉన్నత పాఠశాలలో పి.ఆర్.టి.యూ ఆధ్వర్యంలో ఎన్. ఎం.ఎం.ఎస్ నమూనా గ్రాండ్ టెస్ట్ ను హెచ్ ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఏడాది విద్యార్థులలో ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పి.ఆర్.టి.యూ నమూనా గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. పి.ఆర్.టి.యూ నాయకులు షణ్ముఖ రావు, లక్ష్మణ రావు, తవిటిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ ప్రిపరేషన్ స్థాయి ఎలా ఉందో తెలుసుకొని మెరుగుపరచుకునే వీలుగా సంఘం తరపున గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు షణ్ముఖ రావు, కె.తవిటిరెడ్డి, కె.త్రినాథరావు, కె.రమణమ్మ,జగన్నాధ రావు, నవీన్,జానకీ రామ్, శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలి

## - క్రమం తప్పకుండా మందులు వాడాలి- జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి మీనాక్షి




శ్రీకాకుళం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

ఎయిడ్స్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలి, ఎయిడ్స్ పై అందరూ అవగాహన కలిగి క్రమం తప్పకుండా మందులు వాడాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి మీనాక్షి అన్నారు. డిసెంబర్ 01, ప్రపంచ ఎయిడ్స్ దీనిత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహనా పెంపొందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహనా ర్యాలీకి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏడు రోడ్ల కూడలి వరకు సాగింది అనంతరం ర్యాలీలో పాల్గొన్న వారితో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి. మీనాక్షి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు భయాందోళన అవసరం లేదని మనోనిబరంతో ఉండాలని మంచి ఆహారం తీసుకోవడంతో పాటు వైద్యులు సూచించిన మందులు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని అందుకు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లకు హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన కల్పించినారు. హెచ్ఐవిసోకినా వారు క్రమం తప్పకుండా మందులు వాడడమే కాకుండా ప్రోటీన్స్ తో కూడిన ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్ క్రాస్ సేవలను గుర్తింపు ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో సంఘ సేవకులు మంత్రి వెంకట స్వామి, బెజ్జిపురం యూత్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద రావు, న్యూ బ్లడ్ బ్యాంకు మణికంఠ, ఇండియన్ ఆర్మీ కళింగ రమణ, ఎన్ సి సి కోఆర్డినేటర్ డా పోలినాయుడు, కాకినాడ ఆదిత్య డిగ్రీ కాలేజ్, గవర్నమెంట్ డిగ్రీ బాయ్స్ అండ్ గర్ల్స్ కాలేజెస్ యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ మరియు మేనేజింగ్ కమిటీ బి చిన్మయి రావు, నర్సింగ్ రావు, ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ, పి సతీష్, మరియు సుజాత ఉమా శంకర్ ఇతర రెడ్ క్రాస్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీలో వెనుకబడ్డ రావికమతం



రావికమతం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

డిసెంబర్ పెన్షన్‌కు సంబంధించి రావికమతం మండలం జిల్లాలో వెనుక బడింది. ఆదివారం సాయంత్రానికి 93.68 శాతం పెన్షన్లు పంపిణీ చేసి జిల్లాలో 24వ స్థానంలో ఉంది. మండలంలో 12 వేల 108 పెన్షన్ ల లబ్ధిదారులు గాను ఆదివారం సాయంత్రానికి 11 వేల 343 మందికి మాత్రమే పెన్షన్లు పంపిణీ చేశారు ఇంకను 765 మందికి పెన్షన్ పంపిణీ చేయాల్సి ఉంది.. తమ సిబ్బంది పూర్తిస్థాయిలో శ్రమించినప్పటికీ కొంతమంది లబ్ధిదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లారని, మరి కొంతమంది ఆసుపత్రిలో ఉన్నారని ఎండిఓ వెంకన్న బాబు తెలిపారు . వీరికి కూడ సోమవారం పెన్షన్ మొత్తాన్ని అందజేసి నూరు శాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

# పులి సంచారంపై అప్రమత్తం చేస్తున్న అటవీశాఖ అధికారులు



సారవకోట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

సారవకోట మండలంలో జమ చక్రము గ్రామముతంగి కృష్ణమూర్తి వ్యవసాయ పంట పొలంలోశు క్రవారంరాత్రి పులి సంచారము చేయగా కృష్ణమూర్తి పొలంలో పులి అడుగులు చూసిసచివాలయ మహిళా పోలీసు పల్లి పార్వతి కిసమాచారం అందించగా అటవీ శాఖ సిబ్బందికి పల్లి పార్వతి ఫోన్లో సమాచారం అందించగా అటవీశాఖ బీట్ అధికారి శివ.

# ఆదివారం చదవడం మా కిష్టం కార్యక్రమం




తెర్లాం, డిసెంబరు 1, మేజర్‌న్యూస్

స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చదవడం మా కిష్టం అన్న కార్యక్రమాన్ని గ్రంధాల య అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి జరిపించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు నీతి కథలు ఆలీ బాబా 40 దొంగలు అమ్మ చెప్పిన కథలు వంటి పుస్తకాలను చదివించారు. అలాగే ఇంగ్లీష్ పదాలు పఠనం చిల్డ్రెన్స్ క్లబ్ ఏర్పాటు మొదలగు వాటి గురించి పిల్లలకు విశదీకరించారు. అలాగే పిల్లలకు రక రకాల మ్యాగ్జిన్స్ చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్య క్రమంలో ఆయనతో పాటు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# చాత్తాడ శ్రీవైష్ణవులు సౌమ్యులు

## - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్- డైరీ ఆవిష్కరణ



శ్రీకాకుళం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

చాత్తాడ శ్రీవైష్ణవులు ఎంతో సౌమ్యులని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఎ కాలనీలో ఎమ్మెల్యే కార్యాలయంలో చాత్తాడ శ్రీవైష్ణవ సామాజిక వర్గ కార్తీకమాసం వనభోజన సమారాధన కార్యక్రమ పోస్టర్‌ను, డైరీని ఆదివారం ఆయన కార్యాలయంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చాత్తాడ శ్రీవైష్ణవులు ఐక్యంగా ఉంటూ తమ సామాజిక వర్గ అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. రామానుజంను అనుసరిస్తూ ఆలయాల్లో అర్చకత్వంతో పాటు పలు విధులు వంశపారపర్యంగా నిర్వహిస్తు న్నారని అన్నారు. చాత్తాడ శ్రీవైష్ణవుల వల్ల సంప్రదాయ, ఆచారాలు, సంస్కృతు లు ఉన్నతంగా ఉంటాయని తెలిపారు. భక్తికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ చాత్తాడ శ్రీవైష్ణవులు నిలుస్తున్నారని తెలిపారు. చాత్తాడ శ్రీవైష్ణవ సామాజికవర్గ ప్రజలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

## - గత ప్రభుత్వం హయంలో అప్పుల్లో రాష్ట్రం

## - మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

ఇచ్చిన ప్రతి యొక్క హామీలను నెరవేరుస్తామని, విడతల వారీగా వాటిని పరిష్కరిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పశుసంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బారులో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి మండలాలనుంచి వచ్చిన ప్రజలు నుంచి ఆయన వినతులు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులపాల్కెందని మరి కొద్ది రోజులు మీకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చుతామని అన్నారు. పలు సమస్యలకు సంబందించిన విషయాలు అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో సమస్యలు ఉంటే విడతల వారీగా పరిష్కరిస్తానని కార్యకర్తలకు సూచించారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీఎంపీపీ తర్ర రామక్రిష్ణ, టీడీపీనాయకులు రాంకుమార్, తంగుడు సునీల్ తదితరులు ఉన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై ర్యాలీ

సారవకోట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

మండలంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బుడితి వైద్య సిబ్బంది అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి



వ్యాధి పట్ల అవగాహన కల్పించారు అవలంగి జేబీటీ పాఠశాల విద్యార్థులు హెచ్ ఐ వి ఆంగ్ల అక్షర రూపంలో కూర్చుని ఎయిడ్స్ వ్యాధి ర్యాలీ అవగాహన కల్పించారు.

# విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణముల పంపిణీ

## - అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

## - జిల్లా విభిన్నప్రతిభావంతుల సహాయసంచాలకులు కవిత



శ్రీకాకుళం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

ఈ నెల 3వ ఉదయం 10.30 గం.ల నుండి అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు, స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరం, (కలెక్టరు ఆఫీసు రోడ్డు), శ్రీకాకుళంలో నిర్వహించబడును. నవంబర్ 20వ తేదీన డచ్ భవన మైదానము, డి.ఆర్.డి.ఎ కాంప్లెక్స్ ఎదురుగా జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేయబడును. కార్యక్రమంలో విభిన్నప్రతిభావంతులకు అవసరమగు ఉపకరణముల పంపిణీ జరుగును. కావున జిల్లాలో గల విభిన్నప్రతిభావంతు లందరూ సదరు వేడుకలకు హాజరు కావలసినదిగా కోరడమైనది.

# స్వీయ నియంత్రణ, పరిశుభ్రత ద్వారా ఎయిడ్స్ వ్యాధి నివారణ

## - స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్




ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ, పరిశుభ్రత ద్వారా ఎయిడ్స్ వ్యాధి నివారణ చేయవచ్చని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాసంఘం అధ్యక్షురాలు బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. ఆదివారం జాతీయ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు అవరణలో అమె న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అమె ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా న్యాయ సహాయం అందించబడుతుందని అమె తెలిపారు. అంతేకాకుండా కోటబొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాన్, న్యాయవాధులు బి. నారాయణరావు, యు. తిరుమలరావు, ఎస్. తిరుపతి, పూజారి వాసుదేవరావు, కె. మన్మదరావు, వై. వెంకటరావు, పల్లి వాసుదేవరావు, సీహెఛ్. వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకే అధిక శాతం సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్



కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకంటే అనర్హులకే ఎక్కువ శాతం అందుతున్నాయని మాజీ సైనిక అధికారి, బిజేపీ జిల్లా సైనిక్ సెల్ కన్వీనర్ కెప్టెన్ మెట్ట మన్మధరావు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ ఓటు బ్యాంకు కాపాడుకోటానికి వివిధ రాజకీయ పార్టీలు అర్హత లేనేప్పటికి కొంతమందికి పించన్, రేషన్, తదితర సంక్షేమ ఫథకాలు అందిస్తున్నారని దీంతో నిజమైన అర్హులకు అందకపోవడమేకాక, ప్రభుత్వం పై కూడా బారం పడుతుందని, దీనిపై ఉన్నత స్థాయి అధికారులతో గ్రామాల్లో పూర్తి స్థాయి విచారణ జరిపితే నిజాలు బయటకు వస్తాయని ఆయన తెలిపారు. పెద్దపెద్ద కుటుంబాలకు అర్హతలేకపోయినా రేషన్ అందించటం వల్ల వారు రేషన్‌ను అమ్మటంతో రేషన్ బియ్యం బయటకు వస్తుందని, ఇదే రేషన్‌మాఫియాగా మారుతుందన్నారు. కోటబొమ్మాళి మండలంలో ప్రతి పంచాయతీలోను బోగస్ రేషన్ కార్డులు, అనర్హులైన వారికి వికలాంగ , వృద్దాప్య, ఒంటరి మహిళ పించనులు అందుతున్నాయని ఈ విషయం ఇటీవల దంత గ్రామంలో బయటపడిరదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి అర్హులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందించాలని ఆయన కోరారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య..!



నరసన్నపేట, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండలం బొరిగివలస సమీపం సుబ్బారావు కాలనీలో గంగారావు వేణుగోపాలం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. వివరాలు పరిశీలిస్తే చిన్న బొరిగివలన కు చెందిన ధనలక్ష్మిని శ్రీకాళహస్తి జిల్లా వెంకటగిరి మండలం యార్లపూడి గ్రామానికి చెందిన గంగరాపు వేణుగోపాలంతో కొద్ది రోజుల క్రితం వివాహం జరిగింది. కాగా ఇరువురికి రెండవ వివాహమే, ధనలక్ష్మి మొదటి భర్త చనిపోగా ఒక కుమార్తె ఉంది.వేణుగోపాలం మొదటి భార్య చనిపోగా ఇద్దరు కుమారులు కలిగి ఉన్నాడు . వివాహనంతరము వీరి ఇరువురు గత కొంతకాలం శ్రీకాళహస్తిలో కాపురం ఉన్నారు.సుమారు నాలుగు నెలల క్రితం భార్యాభర్తల మధ్య గొడవలతో ధనలక్ష్మి స్వగ్రామం బొరిగివలస కన్నవారింటికి వచ్చేసింది. ఆమె భర్త కూడా మూడు నెలల క్రితం బొరిగివలస గ్రామానికి చేరుకున్నాడు.ఇతను ఆటో డ్రైవర్గా పనిచేస్తూ, సిమెంట్ పనులు చేస్తూ వుండేవాడు. తన పెద్ద కుమారుడు పుట్టినరోజు విషయంలో తలెత్తిన వివాదంలో కలత చెందిన వేణుగోపాలం ఆదివారం ఉదయం 9 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి స్లాబ్ కు ఉన్న ఉక్కుకు చీరతో ఉరివేసుకొని చనిపోయినట్లు భార్య ధనలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాతపట్నం మండల పరిధిలో పులి సంచారం

## - అడవి శాఖ హెచ్చరికల జారీ..

పాతపట్నం, నవంబర్ 1, మేజర్‌న్యూస్

పాతపట్నం మండల పరిధిలోని పులి సంచరిస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై అటవిశాఖ పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం సాయంత్రం బోరుభద్ర గ్రామ సమీపంలో కనిపించినట్టు ఆ గ్రామ ప్రజలు అటవీశాఖ అధికారులు తెలియజేశారు. గ్రామాల్లో ఎవరు బయటకు రాకూడదని దండోరా వేయిస్తున్నారు. ఇదిలా ఉండగా పాతపట్నం ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీ, మోడల్ స్కూల్ తదితర ఏరియాలోకి ఉదయం ఎవరు వాకింగ్కు వెళ్లరాదని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు కోరారు.

# సాంస్కృతిక వైభవం..

## - కృష్ణవేణి సంగీత నీరాజనం- అరసవల్లిలో మార్మోగిన కర్ణాటక సంగీతం

శ్రీకాకుళం, డిసెంబర్ 1, మేజర్‌న్యూస్

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ దేవస్థానంలో ఆదివారం కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం సాంస్కృతిక వైభవంతో సాగింది. కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ సాంస్కృతిక వారసత్వాన్ని ఈ సంగీత కార్యక్రమం ప్రతిబింబిస్తుందని, ఈ సంగీత విందును ఆస్వాదించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో ప్రఖ్యాత కళాకారులు విదుషి. మండ సుధారాణి బృందం గాత్ర కచేరి (కర్ణాటక శాస్త్రీయ సంగీతం), వయోలిన్-డాక్టర్ మావుడూరు సత్యనారాయణ శర్మ , మృదంగం ఎం శ్రీధర్, ఘటం-మావుడూరు సూర్యప్రసాద్ రావు తదితరులు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. వాతాపి గణపతిం..ఎందరో మహాను భావులు.. వంటి కీర్తనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమాన్ని పర్యాటక మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ తరపున చందర్ నాయక్ మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, ఆర్డీవో సాయి ప్రత్యూష, అరసవల్లి దేవస్థానము డిప్యూటీ కమిషనర్ వై భద్రాజి, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ

పాతపట్నం, నవంబర్ 1, మేజర్‌న్యూస్

పాతపట్నం మండలం కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం పాతపట్నం మండల కేంద్రం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.స్దానిక సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ కృష్ణా రావు ఆధ్వర్యంలో నిర్వహించిన



ర్యాలీలో ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, వాదిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వైద్యాధికారులు వేణుగోపాల్, అనిత,సునీత, షణ్ముఖ రావు, సందీప్ బరోడా,హెడ్ నర్స్ భారతి, ఐసీటీసి కౌన్సిలర్ జి బాబురావు,ఎల్ టి లు పావిని, గోవింద్, హాస్పిటల్ సిబ్బంది,లింక్ వర్ధన్ కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.